## క్లుప్తంగా

### వెల్‌నెస్ సెంటర్‌ను తనిఖీ చేసిన ఆర్డీఓ



**విస్సన్నపేట:** మండలంలోని నర్సాపురం వెల్‌నెస్ సెంటర్‌ను తిరువూరు ఆర్డీఓ కె. మాధురి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు అందించే మందుల్లో కాలం చెల్లినవి ఉన్నట్లు గుర్తించిన ఆర్డీఓ వైద్యాధికారిపై చర్యలకు డీఎంహెచ్‌ఓకు సిఫారసు చేశారు. వెల్‌నెస్ సెంటర్లో రికార్డుల నిర్వహణ కూడా సక్రమంగా లేనట్లు ఆర్డీఓ గుర్తించారు.

**రెవెన్యూ సదస్సులతో రైతులకు ప్రయోజనం..**

రైతులు ఎదుర్కొనే సమస్యల సత్వర పరిష్కారానికి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తిరువూరు ఆర్డీఓ కె. మాధురి సూచించారు. నరసాపురంలో జరిగిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఆర్డీఓ రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు. రైతులకు సత్వరం సేవలందించేందుకు రెవెన్యూ అధికారులు కృషి చేయాలని సూచించారు. అనంతరం నరసాపురంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న సదుపాయాలను పరిశీలించారు. గ్రామ రైతులను కలిసి ధాన్యం కొనుగోలుపై ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.

### డైరీ ఆవిష్కరణ



**మైలవరం:** మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో కోఫౌండర్, హానరరీ చైర్మన్ లకిరెడ్డి జయప్రకాశ్‌రెడ్డి డైరీ, క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. కళాశాల ప్రెసిడెంట్ జి. శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. అప్పారావు, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ డీన్ డాక్టర్ ఎస్. పిచ్చిరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ బి. శివహరిప్రసాద్, ఆఫీస్ మేనేజర్ కె. సాంబశివరావు, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సెక్రటరీ, ట్రెజరర్ గూడూరు నాగిరెడ్డి, వై. సూర్యప్రకాష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

### యోగాతో వ్యాధులు దూరం



**కొండపల్లి(ఇబ్రహీంపట్నం):** ప్రతి రోజూ యోగా సాధన చేయడం ద్వారా మనస్సు ప్రశాంతతో పాటు దీర్ఘకాలిక వ్యాధులు దూరమవుతాయని ఎన్టీటీపీఎస్ సివిల్ విభాగం ఎస్ఈ ఉమామహేశ్వరరావు అన్నారు. కొండపల్లి బి కాలనీ ఆడిటోరియంలో శాంతివన్ యోగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 16 రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత యోగా శిక్షణ శిబిరం మంగళవారంతో ముగిసింది. ఆయన మాట్లాడుతూ అన్ని వయస్సుల వారు యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందొచ్చన్నారు. 12 ఆసనాలతో కూడిన సూర్యనమస్కారాలు సాధన చేయడం ద్వారా మానసిక రుగ్మతలు దరిచేరవని యోగా గురువు లంకే జనార్దన్ అన్నారు. యోగా గురువు దంపతులను ఎన్టీటీపీఎస్ అధికారులు సత్కరించారు.

### లక్ష బిల్వార్చన

**తిరువూరు:** ధనుర్మాసోత్సవాల్లో భాగంగా స్థానిక కోదండ రామాలయంలో మంగళవారం లక్ష బిల్వార్చన నిర్వహించారు. ఆళ్వార్లకు, సీతారామచంద్రస్వామికి విశేష పూజల అనంతరం లక్ష తులసి దళాలతో అర్చన జరిపారు. వేంకటాచలస్వామి దేవస్థానం, రాజుపేట ఆంజనేయస్వామి ఆలయం, శ్రీరంగనాయక స్వామి ఆలయాల్లో ధనుర్మాసోత్సవాలు నిర్వహించారు.

# అన్నదాత ఆందోళన

- అల్పపీడన ప్రభావంతో రోజంతా జల్లులు.
- అక్కడక్కడా మోస్తరు వర్షం
- పొలాలవైపు రైతుల పరుగులు
- పంటను ఎలా కాపాడుకోవాలని ఆవేదన

**జి.కొండూరు:** కోత దశలో వరి పైరు. ఆకాశమంతా మబ్బులు. అప్పుడప్పుడు తుంపర వర్షం. కోత పూర్తయి ధాన్యం ఆరక, కోతలు కోయని వరిపైరును చూస్తూ రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల వచ్చిన వరదలకు మేటలు వేసి, నేల కోతకు గురై, నీటి ముంపులో వరిపైరు కుళ్లి నష్టపోయిన రైతులను అల్పపీడనం మరింత ఆందోళనకు గురిచేస్తోంది. గత రెండు, మూడు రోజులుగా కోతలు పూర్తయిన ధాన్యం ఆరబెట్టేందుకు కూడా అవకాశం లేకపోవడంతో రైతులు చేసేది లేక కుప్పలు చేసి వర్షానికి తడవకుండా పట్టాలు కప్పుకున్నారు. ఆరని ధాన్యాన్ని కుప్పలు చేయడం వల్ల రంగు మారుతుందేమోననే భయం ఒక పక్క, కోత మిషన్లు అందుబాటులో లేక, నేల ఆరక, కోతలు పూర్తికాని రైతులు మరోపక్క ఆందోళన చెందుతున్నారు. జి.కొండూరు మండల పరిధిలో రైతులు ఈ ఏడాది ఖరీఫ్‌లో 8,600 ఎకరాల్లో వరి సాగు చేయగా గత వరదల ప్రభావంతో ముంపునకు గురై 4 వేల ఎకరాలకు పైగా వరిపైరును రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రస్తుతం వరి పంట యాభై శాతం మాత్రమే కోతలు పూర్తవడంతో తుపాను ఉధృతి పెరిగితే రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంది. ప్రభుత్వం వెంటనే స్పందించి తేమ శాతంతో సంబంధం లేకుండా ధాన్యం కొనుగోలు చేయడంతో పాటు ధాన్యంపై కప్పుకునేందుకు అవసరమైన పట్టాలను వెంటనే అందజేయాలని రైతులు కోరుతున్నారు.



కవులూరు శివారులో ధాన్యంపై కప్పిన పట్టాలు



మునగపాడు గ్రామ శివారులో ధాన్యాన్ని కుప్పలు చేస్తున్న రైతులు

### యాభైశాతం మాత్రమే కోతలు పూర్తి

మైలవరం నియోజకవర్గంలోని జి.కొండూరు మండల పరిధిలో ఈ ఏడాది ఖరీఫ్‌లో రైతులు 3,524 హెక్టార్లలో వరి సాగు చేపట్టగా మైలవరం మండల పరిధిలో 2,512 హెక్టార్లు, ఇబ్రహీంపట్నం మండల పరిధిలో 1,828 హెక్టార్లు, రెడ్డిగూడెం మండల పరిధిలో 3,400 హెక్టార్లు, విజయవాడ రూరల్ మండల పరిధిలో 3,725 హెక్టార్లలో వరిని సాగు చేశారు. అయితే ఇప్పటి వరకు యాభై శాతం మాత్రమే వరి కోతలు పూర్తయిన నేపథ్యంలో అల్పపీడనం ప్రభావంతో రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది.

### పెరిగిన యంత్రాల ధరలు

అల్పపీడనం ప్రభావంతో రైతులందరూ తమ పంటను ఒడ్డుకు చేర్చుకునేందుకు కోతలను ముమ్మరం చేయడంతో వరికోత యంత్రాలకు డిమాండ్ పెరిగింది. దీనితో మిషన్ల ధరలను అమాంతంగా పెంచేశారు. గతంలో టైర్ల మిషన్ గంటకు రూ.2 వేలు వసూలు చేస్తే ఇప్పుడు రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకు డిమాండ్ చేస్తున్నారు. చైన్ మిషన్ అయితే గతంలో గంటకు రూ.2,500 వసూలు చేస్తే ప్రస్తుతం రూ.3,500 వరకు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం సైతం తుపాను హెచ్చరికలు ఉన్నప్పటికీ తేమ శాతం పేరుతో కొనుగోళ్లు ఆలస్యం చేయడం, ధాన్యంపై కప్పేందుకు అవసరమైన పట్టాలను అరకొరగా అందజేసి వదిలేయడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

### తేమ శాతంతో పనిలేకుండా కొనుగోలు చేయాలి



ధాన్యం కొనుగోలులో తేమ శాతంతో పనిలేకుండా ప్రభుత్వం కొనుగోలు చేస్తే నష్టాన్ని తగ్గించవచ్చు. అదే విధంగా కోతలు పూర్తయిన ధాన్యంపై కప్పుకునేందుకు పట్టాలను ప్రభుత్వమే అందించాలి. వర్షానికి తడిచిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.

– చెరుకూరి శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ మండల రైతు కన్వీనర్, కవులూరు

### వరికోత నిలిపి వేశాం



రెండెకరాలలో వరిసాగు చేశా. వరి కోతకు వచ్చింది. మారిన వాతావరణంతో కోతను నిలిపివేశా. అల్పపీడనం ప్రభావం ఎక్కువైతే వరి నేలకొరిగి ధాన్యం రంగుమారే అవకాశం ఉంది. రైతులకు ఇబ్బంది తలెత్తకుండా కోత పూర్తయిన వెంటనే ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తే నష్టం తగ్గుతుంది.

– రమావతు శ్రీను, రైతు, మునగపాడు గ్రామం

# క్రిస్మస్ వేడుకలకు చర్చిల ముస్తాబు



నూజివీడులో మేరీమాత చర్చి అలంకరణ



విద్యుద్దీప కాంతుల్లో ముసునూరు ఆర్‌సీఎం చర్చి

**నూజివీడు/మైలవరం/తిరువూరు:** క్రిస్మస్ పర్వదినం సందర్భంగా నూజివీడు, మైలవరం, తిరువూరు నియోజకవర్గాల్లోని చర్చిలు ముస్తాబయ్యాయి. మిరుమిట్లు గొలిపే విద్యుద్దీపాల అలంకరణతో చర్చిలు ఆకట్టుకుంటున్నాయి. ఏసుక్రీస్తు జన్మదినాన్ని వైభవంగా జరుపుకునేందుకు పట్టణవాసులు సిద్ధమయ్యారు. రాజీవ్ సర్కిల్ వద్ద మేరీమాత చర్చి, సమతా నగర్‌లోని సీఎస్ఐ టౌన్ చర్చి, నెహ్రూ పేటలోని ఆర్‌సీఎం చర్చి, అజరయ్యపేటలోని సీఎస్ఐ చర్చి, ఎస్‌డీఏ చర్చిలు విద్యుద్దీపాల కాంతులతో నూతన శోభను సంతరించుకున్నాయి.



చర్చి ప్రాంగణంలో క్రీస్తు జననాన్ని తెలియజేస్తూ ఏర్పాటు చేసిన పశువుల పాక



మైలవరంలో అలంకరించిన చర్చి

### మధ్యాహ్న భోజనం ఏజెన్సీ డ్వాక్రా మహిళలకు ఇవ్వాలి

**ఇబ్రహీంపట్నం:** ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేయనున్న మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీని డ్వాక్రా మహిళా సంఘాలకు ఇవ్వాలని సీఐటీయూ మండల అధ్యక్షురాలు కుంచెం రాజేశ్వరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ డ్వాక్రా మహిళల ఉపాధి కల్పనలో భాగంగా విజయవాడ పరిధిలో నాలుగు జూనియర్ కళాశాలల ఏజెన్సీలు డ్వాక్రా సభ్యులకే ఇవ్వాలని కోరారు. మధ్యాహ్న భోజన పథకం యూనియన్ మండల కార్యదర్శి మంగమ్మ, ఉపాధ్యక్షులు రూతు తదితరులు పాల్గొన్నారు.

- **తిరువూరు:** ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అక్షయపాత్ర ద్వారా నిర్వహించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వరరావు, ఎన్‌సీహెచ్ శ్రీనివాసరావులు వ్యతిరేకించారు. మంగళవారం తిరువూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం బాధ్యతలను వంట ఏజెన్సీలకు అప్పగించాలని కోరారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి బి. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

### రజక అభివృద్ధి సంస్థ జిల్లా అధ్యక్షుడిగా గణపతి



**కొండపల్లి(ఇబ్రహీంపట్నం):** రజక అభివృద్ధి సంస్థ జిల్లా అధ్యక్షుడిగా కొండపల్లి పట్టణానికి చెందిన చీదిరాల గణపతి నియమితులయ్యారు. విజయవాడలో ఈనెల 22న ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పొన్నాడ మోహనరావు, పోలుగల్లు కమ్మన్న అధ్యక్షతన జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో చీదిరాల గణపతి సేవలు గుర్తించి జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేశారు. ఈమేరకు ఆయనకు నియామక పత్రం అందజేశారు. సంఘంలో క్రమశిక్షణ గల నేతగా కొనసాగుతూ రజకుల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే సంక్షేమ పథకాలు రజకులు చెంతకు చేర్చేందుకు పనిచేయాలని సూచించారు.

# బాబు ష్యూరిటీ.. ప్రజల భవిష్యత్ లూటీ

- 27న పోరుబాటను జయప్రదం చేయండి
- మాజీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు

**నూజివీడు:** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే విద్యుత్ చార్జీలను పెంచి రూ.15 వేల కోట్ల భారాన్ని ప్రజల నెత్తిన మోపిందని, బాబు ష్యూరిటీ...ప్రజల భవిష్యత్ లూటీ అన్న చందంగా పాలన తయారైందని మాజీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు విమర్శించారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం ఆయన పోరుబాట వాల్‌పోస్టర్లను విడుదల చేసి విలేకరులతో మాట్లాడారు. సంపద సృష్టిస్తానంటూ కల్లబొల్లి మాటలు చెప్పిన చంద్రబాబు నేడు ప్రజల నెత్తిన చార్జీలు, పన్నుల భారాలు మోపుతున్నారన్నారు. ఈనెల 27న విద్యుత్ కార్యాలయం వద్ద నిర్వహించే పోరుబాటలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము వెంకటేశ్వరరావు, కో–ఆప్షన్ సభ్యుడు రామిశెట్టి మురళీకృష్ణ, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు శీలం రాము, షేక్ యూనిస్‌పాషా (గబ్బర్), పిళ్లా చరణ్ తదితరులు పాల్గొన్నారు.

- **ఇబ్రహీంపట్నం:** కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని వైఎస్సార్ సీపీ ఈ నెల 27న నిర్వహించే పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జెడ్పీటీసీ సభ్యుడు మందా జక్రధరరావు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి మేడపాటి నాగిరెడ్డి కోరారు. ఇబ్రహీంపట్నంలో పోరుబాట వాల్‌పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించి వారు మాట్లాడారు. పట్టణ అధ్యక్షుడు మిక్కిలి శరభయ్య, జిల్లా నాయకులు నిడుముక్కల శివశంకరరావు, పచ్చిగోళ్ల పండు, మాజీ ఎంపీపీ చెరుకు మాధవరావు, నాయకులు పాల్గొన్నారు.



నూజివీడులో వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న మేకా ప్రతాప్ అప్పారావు, నాయకులు

- **తిరువూరు:** పెంచిన విద్యుత్ చార్జీల భారాన్ని తగ్గించాలని తిరువూరు నియోజకవర్గ లీగల్‌సెల్ కన్వీనర్ రేగళ్ల మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ నెల 27న వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో విద్యుత్ చార్జీల తగ్గింపును కోరుతూ చేపట్టిన పోరుబాట కార్యక్రమ వాల్‌పోస్టర్లను మంగళవారం తిరువూరు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి అన్నివర్గాల ప్రజలపై చార్జీల భారం మోపడం సరికాదన్నారు. నగర పంచాయతీ చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయి, కౌన్సిలర్లు తంగిరాల వెంకటరెడ్డి, పరసా శ్రీనివాసరావు, మోదుగు ప్రసాద్, కాకర్లమూడి సుందర కుమార్, మూడు దుర్గారావు, నాయకులు చలమాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### గ్రామ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**మైలవరం:** రెడ్డిగూడెం మండలం మొద్దుల పర్వ గ్రామ సచివాలయంలో మంగళవారం జరిగిన రెవెన్యూ సదస్సులో గ్రామస్తుల నుంచి పట్టాదారు పాసు పుస్తకం కోసం ఒక అర్జీ, సర్వే కోసం రెండు అర్జీలు అందాయని తహసీల్దార్ సుశీలాదేవి తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ వెలివెల నాగేంద్రమ్మ, ఆర్ఐ గంధం పుల్లయ్య, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరరావు, వీఆర్వో నీలయ్య, సర్వేయర్ సంతోష్, జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయ భాస్కరరెడ్డి పాల్గొన్నారు.

- **చాట్రాయి:** చిత్తపూరులో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. భూ సమస్యలపై రైతులు తహసీల్దార్ డి. ప్రశాంతికి అర్జీలు అందజేశారు.

### బెల్టు దుకాణాల్లో మద్యం స్వాధీనం

**తిరువూరు:** తిరువూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఎక్సైజ్ అధికారులు బెల్టు దుకాణాలపై దాడులు నిర్వహించారు. ఎ.కొండూరు, గంపలగూడెం, తిరువూరు, విస్సన్నపేట మండలాల్లోని 23 బెల్టు దుకాణాలలో 334 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఇన్‌చార్జి సీఐ జె. శ్రీనివాస్ తెలిపారు. సారా విక్రయిస్తున్న ఏడుగురిని అరెస్టు చేసి 60 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

### పూరిల్లు దగ్ధం

**చాట్రాయి:** విద్యుత్ షార్టు సర్క్యూట్‌తో చిన్నంపేటలోని కొమ్ము లక్ష్మీకి చెందిన తాటాకు ఇల్లు మంగళవారం మధ్యాహ్నం దగ్ధమైంది. కాలనీ వాసులు మంటలు ఆర్పేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. విస్సన్నపేట అగ్నిమాపక కేంద్రానికి స్థానికులు సమాచారం అందించినా వారు సమయానికి రాలేకపోవడంతో తాటాకు ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. పండుగకు తీసుకున్న నూతన వస్త్రాలు, మూడు కాసుల బంగారం, వంట సామగ్రి, రూ.19 వేల నగదు, 8 బస్తాల ధాన్యం కాలిపోయాయి.

# రక్షకుడు జన్మించిన శుభదినం క్రిస్మస్

**తిరువూరు:** పాపులను రక్షించేందుకు ఏసుక్రీస్తు జన్మించిన శుభదినమే క్రిస్మస్ పర్వదినమని ఎల్ఈఎఫ్ చర్చి పాస్టర్ రెవరెండ్ జార్జి ముల్లర్ అన్నారు. స్థానిక శ్రీనిధి స్కూల్‌లో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగు నింపుతుందని, క్రీస్తు రక్తం ప్రతి పాపం నుంచి మానవులను కాపాడుతుందని చెప్పారు. క్రీస్తు బోధించిన శాంతి, సహనం, ప్రేమ, క్షమాగుణం ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని సూచించారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. పాఠశాల కరస్పాండెంట్ కిశోర్‌బాబు, ప్రిన్సిపాల్ వెంకటనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**క్రీస్తు బోధనలు అనుసరణీయం**

**మైలవరం:** ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయమని ప్రధానోపాధ్యాయుడు ఉడతా లక్ష్మీనారాయణ అన్నారు. మైలవరం శ్రీ లీలావతి గిరిజన పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ వేషధారణలతో అలరించారు. కార్యక్రమంలో కార్యదర్శి రాధాకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




తిరువూరు శ్రీనిధి స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు

- **మైలవరం:** మైలవరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక అసోసియేషన్ హాల్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ముల్లంగి రవికుమార్, కార్యదర్శి పత్తిపాటి రాము సమన్వయంతో జరిగిన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

### ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**తిరువూరు:** తిరువూరు మండల ఆర్యవైశ్య సంఘం, మహిళా విభాగం, యువజన సంఘాల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మంగళవారం రుక్మిణీ కృష్ణ ఆర్యవైశ్య కల్యాణ మండపంలో జరిగింది. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా జంగాల మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా నాళ్ళా సురేంద్ర, కోశాధికారిగా పసుమర్తి వెంకటేశ్వరరావు, పీఆర్‌ఓగా నాళ్ళా సుధాకర్, వాసవీ సేవాదళ్ చైర్మన్‌గా దోసపాటి రవికుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. మండల యువజన సంఘ అధ్యక్షుడిగా రాహుల్, ప్రధాన కార్యదర్శిగా సునీల్, కోశాధికారిగా సాయికృష్ణ, మహిళా విభాగం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా అర్పిత, దారా మంజులరాణి, కోశాధికారిగా సునీత ప్రమాణ స్వీకారం చేశారు.

- **నూజివీడు:** పట్టణంలోని ప్రభుత్వ ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు స్వయంగా తయారు చేసిన పూల బొకేలు విక్రయానికి సిద్ధంగా ఉన్నాయని ప్రిన్సిపాల్ అపర్ణ మంగళవారం తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన పూల బొకేలు కొనుగోలు చేసి ప్రోత్సహించాలని కోరారు.

**DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM**
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayana Bhawan, Dabagardens, Visakhapatnam-530020.

Case No. O.A No. 1018 / 2024
Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of Rules 5 of the Debts Recovery Tribunal (Procedure) Rules, 1993.

Between :
Union Bank Of India, Nuzvid Branch, Krishna District-521201.
VS
Mrs. Parasa Adilakshmi

To,
**Defendant-1: Mrs. Parasa Adilakshmi,** W/o. Niranjan Rao (Late), D.No.15-69, Pathapeta, Nuzvid, Krishna District, AP-521201.
**Defendant-2: Mr. Parasa Kishore Babu,** S/o. Niranjan Rao (Late), D.No.15-69, Pathapeta, Nuzvid, Krishna District, AP-521201.

**PAPER PUBLICATION**

WHEREAS, **OA-1018/2024** was listed before Hon'ble Presiding Officer/ Registrar on **31-12-2024**.

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Application under Section 19(4) of the Act, **OA-1018/2024** filed against you for. recovery of debts of **Rs.23,68,806.47 Ps** (Application along with copies of documents etc. annexed). In accordance with Sub section (4) of the Section 19 of the Act, you the defendants are directed as under:

(1) To show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted.
(2) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application.
(3) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties.
(4) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the tribunal.
(5) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institution holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Registrar on **31-12-2024** at 10.30 A.M failing the application shall be heard and decided in your absence.

Given under my hand and the seal of this Tribunal on this **18th December 2024.**

**Sd/- Signature of the Officer, Authorized to issue summons**